# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 01 అక్టోబరు, 2026 | పేజీలు : 08




హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

## పత్తి కొనుగోళ్ల సజావుగా జరగాలి

2



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పిఏసిఎస్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

**నూతన చైర్మన్ పింగళి వెంకటరెడ్డి, పాలకవర్గానికి ఘన సన్మానం**

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరెడ్డితో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చినప్పటికీ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల కొనుగోలు తదితర అంశాల్లో ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు, కుట్రలను నమ్మవద్దని ఎమ్మెల్యే సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.పీఏసీఎస్‌లు రైతులకు ఆర్థికంగా, వ్యవసాయపరంగా అండగా నిలిచే కీలక సంస్థలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు రుణాలు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సకాలంలో అందేలా పాలకవర్గం పనిచేయాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ నూతన చైర్మన్ పింగళి వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, 66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, మల్లారెడ్డిపల్లి పాక్స్ చైర్మన్ కుమార్, జిల్లా, మండల, డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ జంక్షన్‌కు కొత్త రూపు

- రూ.20 కోట్లతో జంక్షన్ల అభివృద్ధి
- రహదారి విస్తరణ.. డ్రైనేజీ
- సెంట్రల్ లైటింగ్‌తో ట్రాఫిక్‌కు చెక్
- భూపాలపల్లి పట్టణ అభివృద్ధిలో కీలక ముందడుగు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ రూపురేఖలు మారనున్నాయి. పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ, ఇరుకైన జంక్షన్లతో ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా రహదారి విస్తరణ, డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ తదితర అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించారు. అంబేద్కర్ జంక్షన్ భూపాలపల్లి పట్టణానికి ప్రధాన కూడలిగా ఉండటంతో రోజంతా వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా పెద్ద వాహనాలు జంక్షన్‌లో మలుపు తిరిగే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జంక్షన్‌ను విస్తరించి వాహనాల రాకపోకలకు మరింత వెసులుబాటు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. మూడు ప్రధాన మార్గాలకు కొత్త రూపం అంబేద్కర్ సెంటర్ నుంచి కృష్ణకాలనీ వరకు, అంబేద్కర్ సెంటర్ నుంచి రాంనగర్ వైపు, అలాగే ఓసీ జంక్షన్ వరకు ఉన్న రహదారులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. సింగిల్ రోడ్లుగా ఉన్న మార్గాలను డబుల్ బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయడంతో పాటు సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి ఓసీ జంక్షన్ వరకు రహదారి, డ్రైనేజీతో పాటు సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. బస్టాండ్ ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల్లోనూ అవసరమైన విస్తరణ పనులు చేపట్టనున్నారు.

**కాంస్య అంబేద్కర్ విగ్రహం**

జిల్లా కేంద్రంలోని ప్రస్తుత అంబేద్కర్ విగ్రహం స్థానంలో నూతన కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జంక్షన్ అభివృద్ధిలో భాగంగా పరిసర ప్రాంతాలను సుందరీకరించడంతో పాటు ఆకర్షణీయమైన లైటింగ్, పూల మొక్కలు, పెయింటింగ్స్ తదితరాలతో జంక్షన్‌కు కొత్త హంగులు తీసుకురావాలని అధికారులు ప్రణాళిక రూపొందించారు.

**అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి**

భూపాలపల్లి పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికారికంగా పేర్కొంటున్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్ తదితర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరినట్లు ఇటీవలి జిల్లా కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులతో సమావేశం

తరువాయి 2లో

## పౌరులకు పారదర్శకమైన సేవలు



6



# సమర్ధవంతంగా వాక్సినేషన్

**డిఎంహెచ్ఒ రాజారెడ్డి**

**ప్రజాపక్షం/నర్సంపేట రూరల్ :** ఆరోగ్య కేంద్రాలలో చిన్నారులకు నిర్వహించిన వాక్సినేషన్‌ను సమర్ధవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజారెడ్డి

తరువాయి 2లో

## అంబేద్కర్ జంక్షన్‌కు కొత్త రూపు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ఇదిలా ఉంటే భూపాలపల్లి జంక్షన్ అభివృద్ధి పనుల్లో మంగళవారం అంబేద్కర్ సెంటర్లో ఉన్న వ్యాపార సముదాయాలు మున్సిపల్ అధికారులు జేసిబితో తొలగించే పనులు 2వ రోజు శరవేగంగా నడుస్తున్నాయి. భూపాలపల్లి పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. ప్రభుత్వం కేటాయించిన రూ.20 కోట్ల నిధులను సద్వినియోగం చేసి, అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తాం. పట్టణ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయి.

## ఎక్స్‌టర్నల్ ఎవల్యుయేషన్ విధానాన్ని తక్షణమే రద్దు

**ప్రజాపక్షం/గూడూరు :** పాఠశాల విద్యాశాఖ అమలులోకి తెచ్చిన ఎక్స్టర్నల్ మూల్యాంకన విధానం ప్రాథమిక విద్యా హక్కు చట్టం నిర్దేశించిన నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) ప్రాథమిక సూత్రాలకే గొడ్డలి పెట్టుగా మారిందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల కేంద్రంలో జిల్లా ఉపాధ్యాయులు మోకాళ్ళ వెంకన్న అధ్యక్షతన బుధవారం మహబూబాబాద్ జిల్లా కమిటి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొర్నంది రామయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల సామర్థ్యాలను నిత్యం పర్యవేక్షిస్తూ వారి వెనుకబాటుతనాన్ని గుర్తించి నివారణ బోధన అందించడమే సీసీఈ ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. తరగతి గదిలో బోధించే ఉపాధ్యాయుడిని కాదని బాహ్య పాఠశాలల టీచర్లతో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయించే నిర్ణయం ఏకపక్షమని మండిపడ్డారు.దీనివల్ల నిరంతరం తరగతి బోధనకు తీవ్రఅంతరాయం వృథా కావడమే కాక చిన్నారులపై తీవ్ర మానసిక ఒత్తిడి పెరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల ఉపాధ్యాయులు మద్దెల వీరస్వామి దాసరి ఉపేందర్ గుగులోత్ దేవ్‌సింగ్ దారం శ్రీను డి పగడయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా గట్టు శంకర్ గౌడ్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** లక్ష్మీ దేవి పేట గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడిగా గట్టు శంకర్ గౌడ్ వరుసగా నాలుగో సారి ఎంపికయ్యారు. బుధవారం మండలంలోని లక్ష్మీ దేవి పేట గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా మేర్గు మల్లయ్య, డైరెక్టర్లుగా చిర్ర హరీష్, గణేష్, వీరగాని రమేష్, గట్టు శ్రీనివాస్, సాంబయ్య, ప్రశాంత్, పెరుమాండ్ల విక్రమ్, జనగాం రవి, కారుపోతుల రాజు, పబ్బ రమేష్, బుర్ర సదానందం, అశోక్ సలహాదారులుగా దొమ్మటి సదయ్య గట్టు పెద్ద రాజయ్య, చిర్ర వీరయ్య, అంతటి పెద్ద మొగిలి, గట్టు చినరాజయ్య, గట్టు కుమారస్వామి, పెరుమాండ్ల పున్నం, కొండ తిరుపతి, మామిడ్ల సంపత్, వీరగాని సాంబయ్యలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గట్టు శంకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు ద్విచక్ర వాహనాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు.

# పత్తి కొనుగోళ్లు సజావుగా జరగాలి

**ప్రజాపక్షం/హనుమకొండ :** రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా, సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పత్తి కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ రవితో కలిసి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పత్తి సాగు, అంచనా దిగుబడి, మద్దతు ధర, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మొదలగు అంశాల మీద కలెక్టర్ విస్తృతంగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పనిచేసి పత్తి కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ మార్కెటింగ్ సీజన్‌కుగాను కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాకు రూ. 8,667 మద్దతు ధరగా నిర్ణయించిందని, పత్తిలో తేమ శాతం 8 నుండి 12 శాతం లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సీజన్‌కి 75747 ఎకరాల్లో పత్తి సాగు కాగా... 681723 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తోందని అంచనా వేయడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా సీసీఐ అధికారులు త్వరగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. జిన్నింగ్ మిల్లలో ఉన్న తూకం యంత్రాలను అలాగే వె బ్రిడ్జిలను లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీ చేయాలన్నారు.

కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు ఆధార్ నెంబర్‌తో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్థానిక మండల తహసీల్దార్, వ్యవసాయ, పోలీస్, ఏఎంసీ సెక్రటరీ, సీసీఐ, రైతు మొదలగు వారితో కమిటీ ని నియమించి పత్తి కొనుగోళ్ల సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరగాలన్నారు. వ్యవసాయ, పంచాయతీ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో స్లాట్ బుకింగ్, తేమ శాతం మొదలగు అంశాల మీద రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో డీఎంఓ అనురాధ, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎన్పీడీసీఎల్, అగ్రికల్చర్, ట్రాన్స్‌పోర్ట్, ఏఎంసీ సెక్రటరీ లు, లీగల్ మెట్రాలజీ, అగ్నిమాపక శాఖ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

# వేలేరుకు గోదావరి జలాలు తీసుకొస్తాం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/వేలేరు :** గండి రామారం ఎత్తిపోతల పథకం ద్వారా అతి త్వరలోనే వేలేరు మండలానికి గోదావరి జలాలను తీసుకొచ్చి రెండు పంటలకు సాగునీరు అందిస్తామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నలుగురు కల్యాణలక్ష్మి –షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.4,00,464, తొమ్మిది మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.3,49,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఇటీవల దాడిలో గాయపడిన వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదావత్ లక్ష్మ ణ్ నాయక్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.పీచర గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటలక్ష్మి, ధర్మసాగర్ మండలం నారాయణగిరికి చెందిన పింగిలి మణెమ్మ కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. యాసంగి పంటలకు గండి రామారం లిఫ్ట్1 పనులు పూర్తి చేసి వేలేరుకు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ కోమి, ఎంపీడీవో కిషన్ నాయక్, సర్పంచులు,బిల్ల యాదగిరి,ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు.. సైబర్ మోసాలపై అప్రమత్తం



బండారుపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు పోలీసుల అవగాహన

**ప్రజాపక్షం/ములుగు :** డ్రగ్స్ వినియోగంతో కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బండారుపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు ములుగు పట్టణ పోలీసులు అవగాహన కల్పించారు. బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ సింగారం దేవకి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ములుగు పట్టణ ఎస్ఐ సాయికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. నిషేధిత మత్తు పదార్థాల వినియోగానికి ఎవరైనా ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి కౌన్సిలింగ్ ద్వారా సాధారణ జీవితం గడిపేలా సహకరిస్తామని తెలిపారు. డాక్టర్ నందకిశోర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వలన ఆరోగ్య సమస్యలతో పాటు నేరపూరిత ఆలోచనలు పెరిగే ప్రమాదం ఉందని వివరించారు. అనంతరం హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ విద్యార్థులతో నిర్వహించిన సైబర్ సేఫ్టీ ముఖాముఖి కార్యక్రమాన్ని టి శాట్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఎస్ఐ సాయికృష్ణతో కలిసి విద్యార్థులు కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం సైబర్ మోసాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ పెట్టుబడులతో డబ్బులు రెట్టింపు చేస్తామనే మోసపూరిత ప్రకటలను నమ్మవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం రేపు నిరసనలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే 'డిమాండ్ల దినోత్సవం'ను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే–ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి ఊటుకూరు సాయిరాం కోరారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్ల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పి.వి. మదన్ మోహన్, తోట సుధాకర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కంకణాల సంతోష్, పి.వేణుమాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య , కోశాధికారి బోల్ల అమర్‌పాల్గొన్నారు.

## సమర్థవంతంగా వాక్సినేషన్

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. నర్సంపేట మండలంలోని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏఏఎం), నర్సంపేట్3లో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ సెషన్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజారెడ్డి, డిఐఓ/డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టీకాల కోల్డ్ చైన్ వ్యవస్థ, వ్యాక్సిన్‌ల లభ్యత, రికార్డులు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని సూచికల్లో పనితీరును మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ కోల్డ్ చైన్ వ్యవస్థను నిరంతరం సక్రమంగా నిర్వహించాలని, టీకాల విషయంలో ఓపెన్ వాయిల్ పాలసీ ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. టీకా వాయిల్‌ను తెరిచిన వెంటనే వాయిల్‌పై తెరిచిన తేదీ, సమయాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. అర్హత కలిగిన పిల్లలందరూ టీకాలు పొందేలా ఆశలు డ్యూ లిస్ట్ ప్రకారం పిల్లలను మొబిలైజ్ చేయాలని ఆదేశించారు. సెషన్ సైట్‌కు అవసరమైన అన్ని టీకాలను ముందుగానే తీసుకురావాలని సూచించారు. టీకాల వివరాలను ఇవిన్ వెబ్ సైట్ లో ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు నమోదు చేసి, వ్యాక్సినేషన్ రిపోర్టింగ్‌ను సక్రమంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన టీకా సేవలు అందించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, అన్ని సూచికల్లో పనితీరును మెరుగుపరచాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు.

## మంద అనసూర్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మంద అనసూర్య ఆకస్మిక మృతి పట్ల సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు, ఐఎల్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమనాదం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కడారి ప్రభాకర్ రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన అనసూర్య గృహాన్ని సందర్శించి వారి కుమారులైన రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి, రిటైర్డ్ హెడ్మాస్టర్ చంటయ్య, మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ అనసూర్య కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల బలోపేతానికి అంకిత భావంతో కృషి చేశారని, వారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల ఆశయాల సాధనకు కృషి చేయడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు.

## ఘనంగా సీమంతాలు



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామ రైతు వేదికలో బుధవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి సిడిపివో నీలిమ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం గర్భిణులకు సంప్రదాయబద్ధంగా పసుపు కుంకుమ గాజులు పూలు పండ్లు పౌష్టికాహార కిట్లను అందజేసి ఆశీర్వదించారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ గర్భధారణ సమయంలో మహిళలు శారీరక మానసిక ఉల్లాసంతో ఉండాలని పోషకాలతో కూడిన సమతులాహారాన్ని తీసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బంద కృష్ణ అంగన్ వాడి సూపర్వైజర్ మాధవి హెల్త్ వైద్య సిబ్బంది సరిత శ్రీలత అంగన్‌వాడి టీచర్లు భారతి భవాని సుశీల మంగ పూలమ్మ రాధ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కుటుంబాన్ని పరామర్శించిన మధుసూదనాచారి

ప్రజాపక్షం/గణపురం : గణపురం మండలం గొల్లపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన దాసరి రాజు కుటుంబాన్ని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బుధవారం పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట కోలా రవిగౌడ్, మేకల రజిత, కర్రే ప్రవీణ్, బండారి కిరణ్, అల్లూరి శ్రీను, అనిల్, ఓంకార్, తిరుపతి, శ్రీకాంత్, రాజమల్లు, సందీప్, పాల్గొన్నారు.

## పిఎం సూర్యఘర్‌పై మూడు రోజుల అవగాహన శిబిరం

ప్రజాపక్షం/ములుగు : ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్1 నుండి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ములుగు డివిజన్ కార్యాలయంలో సేవా సేతు అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు బి బిక్షపతి ఎస్ఈ ములుగు సర్కిల్, టిజి రెడ్‌కో జిల్లా మేనేజర్ రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ విక్రేతలు, బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొని రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు విధానం, బ్యాంక్ రుణ సౌకర్యాలు, ఆర్థిక సహాయం, పథకం అమలుకు సంబంధించిన అంశాలను వివరిస్తారు. అలాగే రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థపై ప్రత్యక్ష ప్రదర్శన, లబ్దిదారులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వెల్ఫేర్ అసోసియేషన్లు, ఆసక్తి ఉన్న ప్రజలు ఈ మూడు రోజుల శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై పిఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## హెచ్ఎం గాంగుకు సన్మానం

ప్రజాపక్షం/గోవిందరావుపేట : మండలంలోని కర్లపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న గాంగు నాయక్ హనుమకొండ లయన్స్ క్లబ్బులో సన్మానం అందుకున్నారు. ఇటీవలే ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రభుత్వ విద్యాశాఖ గుర్తింపు అందుకున్న గాంగునాయక్ మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో ఉపాధ్యాయులుగా సేవలందించినందుకు గాను హనుమకొండ లయన్ క్లబ్ ఆధ్వర్యం లో మంగళవారం ఘనంగా సన్మానించారు. సందర్భంగా బుధవారం గాంగునాయక్ పాఠశాలలో మీడియాతో మాట్లాడుతూ తన గురువైన వరదారెడ్డి ఎస్సార్ విద్యా సంస్థల చేతుల మీదుగా సన్మానాన్ని అందుకోవడం.ఈ జన్మకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు ఎన్నో రంగాలలో విశిష్ట సేవలు అందించిన జాబితాలో తన పేరు ఉండడం లయన్స్ క్లబ్ గౌరవం అందుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ సన్మానం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు ముందు ముందు కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తానని అన్నారు.

# వరి విత్తనోత్పత్తిలో మెళకువలు తప్పనిసరి



ప్రజాపక్షం/గణపురం : నాణ్యమైన విత్తనోత్పత్తితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆత్మ 2026–27 సహకారంతో వ్యవసాయశాఖ చెల్పూర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పిఏసిఎస్ చెల్పూర్‌లో రైతులు, సభ్యులకు వరిలో విత్తనోత్పత్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పిఏసిఎస్ ద్వారా కేఎన్ఎం 1638 వరి విత్తనోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ధృవీకరించిన మూల విత్తనాన్ని ఎంపిక చేసుకుని, కలుపు మొక్కలు, ఇతర వరి రకాల కల్తీ లేకుండా పొలాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. పంటను తరచూ పరిశీలిస్తూ ఇతర రకాల మొక్కలను తొలగించాలని, పురుగు, తెగుళ్లను సమగ్రంగా నివారించాలని చెప్పారు. పుష్పించే దశ, కోతకు ముందు రోగింగ్ నిర్వహించడం ద్వారా జన్యు స్వచ్ఛతను కాపాడుకోవచ్చన్నారు. కోత అనంతరం విత్తనాన్ని శుభ్రపరిచి, తగిన తేమకు ఆరబెట్టి శాస్త్రీయ పద్ధతిలో నిల్వ చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఐలయ్య మాట్లాడుతూ విత్తన ధృవీకరణ సంస్థ నిబంధనలు, ప్రమాణాలను పాటిస్తూ విత్తనోత్పత్తి చేపట్టాలని సూచించారు. నాణ్యమైన విత్తనోత్పత్తితో రైతులకు అదనపు ఆదాయంత పాటు స్థానికంగా నాణ్యమైన విత్తనాల లభ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కావటి రవీందర్, సిఈఓ సూర రవీందర్, ఆత్మ కమిటీ సభ్యులు రాజయ్య, నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ పొనగంటి మల్లార్‌రావు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

ప్రజాపక్షం/భూపాలపల్లి : భూపాలపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపెట్టకుండా అభివృద్ధి పేరుతో దుకాణాలను తొలగించడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో పేద చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని అన్నారు. రోడ్డు విస్తరణ చేపట్టే ముందు వారికి తగినంత సమయం ఇచ్చి, ప్రత్యామ్నాయ స్థలాలు లేదా జీవనోపాధికి అనుకూలమైన ఏర్పాట్లు చేసిన తర్వాతే తొలగింపు చర్యలు చేపట్టి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్, సెలూన్లు తదితర చిన్న వ్యాపారాలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని, వారి పరిస్థితిని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులు భూపాలపల్లి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో భూపాలపల్లి పట్టణంలోని పేదల కోసం సుమారు 1,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వేషాలపల్లి, భాస్కర్ గడ్డలో నిర్మించినట్లు తెలిపారు. అందులో సుమారు 500 ఇళ్లను తమ హయాంలోనే లబ్ధిదారులైన పేద కుటుంబాలకు అందించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, నూనె రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై బిజెపి నిరసన



24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్

ప్రజాపక్షం/గణపురం : తెలంగాణలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపు మేకు గణపురం మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట బిజెపి నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ మంద మహేష్ మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రైతులకు ఎదురవుతున్న విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు పంటలకు నీరు అందించలేక ఇబ్బందులు పడుతున్నారని, అరకొర త్రీఫేజ్ సరఫరాతో మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు కొనసాగితే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్, బొద్దుల మొగిలి, మాదాస మొగిలిగౌడ్, నాయకపు నరసింహారాములు, మాడిశెట్టి సాంబశివుడు, వద్దం రాజశేఖర్, వేముల రమేష్, రైతులు, పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ తొలిముద్దపై అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం/గోవిందరావుపేట : తాడ్వాయి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పసర సెక్టార్లో పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం పసర 5 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద తల్లులకు పోషకాహారం పిల్లల ఆరోగ్యం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు గర్భస్థ దశ నుంచి రెండేళ్ల వయస్సు వరకు ఉండే 1000రోజుల ప్రాముఖ్యతను తల్లులు గుర్తించాలని తెలిపారు మూడు నుంచి ఆరేళ్ల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు అంగన్వాడీ కేంద్రాల్లో 36 సంవత్సరాల పిల్లలకు అందిస్తున్న తొలిముద్ద పథకం ద్వారా పోషకాహార భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు ఒక రోజు ఉప్మా మరో రోజు కిచిడి వంటి అల్పాహారాలను అందిస్తున్నామని వాటిలోని పోషక విలువలను తల్లులు తెలుసుకోవాలని సూచించారు ఎస్ఎమ్ ఎమ్ఏఎమ్ కేటగిరిలో ఉన్న పిల్లకు బాలామృతం ప్లస్‌ను తప్పనిసరిగా అందించాలని సూచించారు అన్ని రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై తల్లులకు అవగాహన కల్పించారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాన్ని మన అంగన్వాడీ మన బాధ్యతగా భావించాలని సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా తల్లులు తాము పాటిస్తున్న పోషకాహార ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకున్నారు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ జ్యోతి ప్రథమ్ కోఆర్డినేటర్ కుమార్ సెక్టార్ టీచర్లు ఆశా వర్కర్ ఆయా తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి

ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని వయోవృద్ధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వయోవృద్ధుల సంక్షేమం, రక్షణపై అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అంశాలపై కార్యక్రమంలో చర్చించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

## స్టేషన్‌ఘనపూర్‌లో రెండు బార్లకు దరఖాస్తులు

ప్రజాపక్షం/జనగామ : జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్‌లో రెండు బార్లు ఏర్పాటుకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా అబ్కారీ శాఖ అధికారి ఎన్ అంజిరెడ్డి తెలిపారు. జిల్లాలో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధి ఏర్పాటుతో పట్టణ జనాభా పెరగడం, పట్టణ స్థానిక సంస్థల పరిధి విస్తరణ నేపథ్యంలో రెండు బార్ల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ ఎక్సైజ్ రూల్స్ 2005 ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు ఈ నెల 27న నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు. ధరఖాస్తు రుసుము లక్ష రూపాయలు కాగా 12 అక్టోబర్ 2026 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ధరఖాస్తులను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని లాటరీ పద్ధతిలో అక్టోబర్ 16న ఎంపిక ఉంటుందన్నారు. అర్హత కలిగిన, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని, మిగతా సమాచారం కోసం 8712658996, 8712659006 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్

ప్రజాపక్షం/జనగామ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సందీప్‌కుమార్ ఝా తెలిపారు. బుధవారం ఆయనొక ప్రకటన చేస్తూ 01 నవంబర్ 2026 నాటికి కనీసం మూడు సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన అభ్యర్థులు ఫారం18 ధరఖాస్తును ఎఈఆర్ఓ, నియమిత అధికారికి సమర్పించాలన్నారు. నవంబర్ 6 వరు ఫారం 18 ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 20న ముసాయిదా జాబితా తయారీ, ముద్రణ ప్రక్రియ పూర్తి చేసి నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. అదే రోజు నుండి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, డిసెంబర్ 25లోగా వాటిని పరిష్కరించి డిసెంబర్ 30న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓకు వినతి

ప్రజాపక్షం/జనగామ : హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ బెన్షాలోం, డిఆర్‌డిఓ భాస్కర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ హమాలీ కార్మికులతో ఎలాంటి చర్చలు జరపకుండా ఐకెపి నిర్వాహకులు ఏకపక్షంగా ఒప్పంద పత్రాలు తయారు చేసి కార్మికులతో బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారన్నారు. ఐకెపి నిర్వాహకులు హమాలీ కార్మికులతో సమావేశం నిర్వయించి రేట్లు నిర్ణయించాలన్నారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, గోదాములు తదితర ప్రాంతాల్లో హమాలీ కార్మికులు అత్యంత కష్టమైన శారీరక శ్రమ చేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్నారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు భైరగోని బాలరాజు, నాయకులు గజ్జెల్లి రమేష్, కొంగరి నర్సయ్య, మద్దూరి యాదగిరి, పెండ్యాల శ్రీనివాస్, శాడ వెంకటయ్య, కిష్టయ్య, దస్తగిరి, నరసయ్య పాల్గొన్నారు.

# రైతు అవసరాలే రెడ్లవాడ సొసైటీ అజెండా

యాసంగి నుండి విత్తనాలు, పురుగుమందులు

మూడు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ప్రజాపక్షం/నెక్కొండ : రైతు అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించేందుకు రెడ్లవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం నిర్ణయించింది. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సంఘం భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే యాసంగి నుండి ఎరువులతో పాటు విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రెడ్లవాడ, తోపనపల్లి, అలంకానిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా కృషి చేస్తామన్నారు. సొసైటీ కాంపౌండ్ వాల్ తోపాటు అవసరమైన అభివృద్ధి పనులను ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రెడ్లవాడ సర్పంచ్ దగ్గు సంతోష్, గోట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్, ఎంసిసి డైరెక్టర్ దూదిమెట్ల కొమురయ్యతో పాటు సొసైటీ సిఇఒ మొదెం సురేష్, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ప్రజాపక్షం/నెక్కొండ : మండలంలోని మడిపల్లి భూక్య తండాకు చెందిన లావుడ్యా రవీందర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.12,500చెక్కును రామలింగేశ్వర ఆలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నెక్కొండ సహకార సంఘం డైరెక్టర్ కెసి సుబ్బారెడ్డి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సహకార సంఘం మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రామలింగేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, వజ్జాల వెంకటరెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ఎఎల్ఎం ప్రసాద్ చొరవ

ప్రజాపక్షం/నడికూడ : హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్‌తో పాటు రెండు గ్రామాలకు విద్యుత్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఎఎల్ఎం ప్రసాద్ చొరవ చూపుతున్నారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కారం అయ్యే వరకు సంబంధిత సిబ్బందితో సమన్వయం చేస్తున్నారని తెలిపారు.

## సూర్యఘర్‌పై మూడు రోజుల అవగాహన శిబిరాలు

వరంగల్ జిల్లాలో మూడు కేంద్రాల్లో సేవాసేతు కార్యక్రమాలు



ప్రజాపక్షం/ఖిల్లా వరంగల్ : ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుతో విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునే అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనపై అక్టోబరు 1 నుండి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు సేవా సేతు అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు టిజి రెడ్‌కో ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ తెలిపారు. వరంగల్ జిల్లాలో వరంగల్ సబ్ డివిజన్ టిజిఎన్‌పిడిసిఎల్ కార్యాలయం, ఓసిటి, వరంగల్, వర్ధన్నపేట సబ్ డివిజన్ టిజిఎన్‌పిడిసిఎల్ కార్యాలయం నర్సంపేట రైతు వేదికల్లో శిబిరాలు జరుగుతాయని తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులు, ఆర్‌డబ్ల్యూఏలు, వెల్ఫేర్ సంఘాలు, ఆసక్తి ఉన్న ప్రజలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## విద్యావేత్త తాళ్ళ మల్లేశంకు ప్రముఖుల ఘన నివాళి

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : లిర్నర్స్ ల్యాండ్, తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు తాళ్ళ మల్లేశం దశదినకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల చైర్మన్ నడిపినేని నారాయణరెడ్డి, తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం పాల్గొని మల్లేశం చిత్రపటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ వద్దూల నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఎంసిపిఐ(యు) గుగులోతు అరుణ్ నాయక్




ప్రజాపక్షం/రాయపర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంసిపిఐ(యు) మండల నాయకులు గుగులోత్ అరుణ్ నాయక్ అన్నారు. ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హామీలు అమలు చేయాలని కోరుతూ బుధవారం మండల తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఎం.శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం చెందారని హామీలలో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల మంద రవి, బత్తిని కుమారస్వామి, యాదగిరి, గజ్జల రాజు, గుగులోతు లాలునాయక్, గుగులోతు గణేష్, గుగులోతు సుమన్, బత్తిని ప్రశాంత్, బనోతు సోమన్న, లక్పతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతుల నర్సంపేట మండల కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/నర్సంపేట : ఆయిల్ పామ్ రైతుల నర్సంపేట మండల కమిటీని నర్సంపేటలోని రైతు వేదిక భవనంలో బుధవారం ఎన్నిక చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు సంద్యాల కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గం హాజరై ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా బండారి రమేష్, ప్రధాన కార్యదర్శి తుమ్మ శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు పోతు శంకర్, మోతె గోదాదేవి, సహాయ కార్యదర్శి పోతు నవీన్, కోశాధికారి వడ్లకొండ రవికిరణ్, కార్యవర్గ సభ్యులు గజ్జి వెంకటేశ్వర్లు, మందడపు అప్పారావు, చుండు వెంకటేశ్వర్లు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇ.వి. శ్రీనివాస్ రావును కలిసి పూలే ఆశయ సాధన సమితి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలకమండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇ.వి.శ్రీనివాస్‌రావును పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో హనుమకొండలోని హరిత కాకతీయలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇవి.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, తనపై విశ్వాసంతో రాష్ట్ర పాలకమండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, సమాజంలోని ప్రతి వర్గానికి సేవలు చేరేలా సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్‌రెడ్డి జాగృతి నాయకులు గుర్రం ప్రభాకర్ రెడ్డి, రెంటాల కేశవరెడ్డి తదితరులు పాల్గొని ఇవి. శ్రీనివాస్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై సర్వసభ్య సమావేశంలో చర్చ




ప్రజాపక్షం/ఖానాపురం : మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ అద్వైత ఆధ్వర్యంలో బుధవారం మండల కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు, 18 శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. పలు సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేశారు. వడ్డీలేని రుణాలను ఎలాంటి కమిషన్, ఫీజు లేకుండా లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ప్రతి నెల 1, 3వ శనివారాల్లో గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఎస్‌టి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్, ఎఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల ప్రత్యేకాధికారి నారాయణరెడ్డి, ఎంపిడిఒ అద్వైత, ఎంఆర్ఓ రమేష్, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరికోల్‌లో పోషణ్ అభియాన్

సర్పంచ్ కుమార్ స్వామి, సూపర్ వైజర్ శ్రీదేవి

ప్రజాపక్షం/నడికూడ : నడికూడ మండలం రాయపర్తి సెక్టార్ వరికోల్ గ్రామంలో సెక్టార్ స్థాయిలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు,పిల్లలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, స్థానికంగా దొరికే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. పోషణ ప్రతిజ్ఞ చేశారు.

## అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్ – నల్గొండ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. హనుమకొండలోని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని నాయకులకు సూచించారు. ప్రతి డివిజన్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, మాజీ డివిజన్ ప్రెసిడెంట్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

ఎంసిపిఐ(యు)



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ మండల డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ హంస రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సమాజమును పక్కదారి పట్టించే గారడీ మాటలతో గద్దె ఎక్కి ప్రజల మౌలిక సమస్యలు అయిన విద్య, వైద్యం, ఆహారం, ఉద్యోగం, ఉపాధిలాంటి కనీస వసతులు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దం నాగార్జున, మాలోతు రాజేష్ నాయక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, నూతనకంటి బాబు, శిరీష, అరుణ లక్ష్మి , సంతోష్ పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/గూడూరు** : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం గూడూరు మండల కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్ నాగభవనికి వినతి పత్రం అందజేశారు. పది ప్రధాన డిమాండ్లతో కూడాన వినతి పత్రాన్ని తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు పానుగంటి నర్సయ్య నూకల ఉపేందర్ బందెల వీరస్వామి కటకం బుచ్చిరామయ్య పాల్గొన్నారు

## నిరుపేద విద్యార్థికి మహా ఆది సేవా సమితి ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/తొర్రూరు** : ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీటు సాధించిన మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన కొమ్ము ప్రకాశ్ నిరుపేద మాదిగ విద్యార్థికి మహా ఆది సేవా సమితి సభ్యులు అండగా నిలిచి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కొమ్ము ప్రకాశ్ ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడవద్దనే ఆలోచనతో ఉన్నత విద్య కోసం ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు మహా ఆది సేవా సమితి సంస్థ ప్రతినిధి డాక్టర్ అలువాల విజయ్‌కుమార్ తెలిపారు. ఎంఈఒ మహంకాళి బుచ్చయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నకరకంటి కొమురయ్య, గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, మాస్ సభ్యులు డాక్టర్ ధర్మారపు నాగయ్య, రాయిశెట్టి యాకేందర్, మంగళపల్లి భరత్‌చంద్ర, ధర్మారపు రమేశ్, ధర్మారపు యాకూబ్, మంగళపల్లి బాలాజీ, ధర్మారపు క్రిష్ణ, గిరి పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థిని

**ప్రజాపక్షం/తొర్రూరు** : పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థిని ఎం.లాస్యశ్రీ ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ సాధించింది. సెప్టెంబర్ 27న ముంబాయిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో అండర్ 14 విభాగంలో ఎం.లాస్యశ్రీకి కుమిటీ విభాగంలో గోల్డ్ మెడల్, కటా విభాగంలో బ్రాంజ్ మెడల్‌ను సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్, యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి లాస్యశ్రీని శాలువాతో సత్కరించి రూ.ఐదు వేలు ప్రోత్సాహక నగదును అందజేసి కరాటే మాస్టర్ రాజ్‌కుమార్, శ్రీధర్‌లను అభినందించారు. పట్టణ కేంద్రంలోని బీరప్ప నగర్‌లోని శ్రీనలంద పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో సత్తా చాటారు. ప్రతిభకనబర్చిన వారిలో కె.శి సాత్విక్, మామిళ్లపల్లి ప్రజ్వల్ విరాట్, రిషితేజ్, విష్ణు తేజ్, గౌతమ్‌నంద ఉన్నారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్‌పిఎస్ శివ, ప్రైమరీ కోఆర్డినేటర్ రజిని, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సుధారాణి, అకాడమిక్ డీన్ వీరన్న, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు, కరాటే మాస్టర్ రాజ్‌కుమార్, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం

### సిపిఐ రాష్ట్ర మాజీ నాయకుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/తొర్రూరు** : బిజెపి ఆర్ఎస్ఎస్‌ల నాయకత్వంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం నుంచి ఏర్పడుతున్న ప్రజాస్వామ్య ముప్పును ఎదుర్కోవడానికి ఐక్యంగా ఉద్యమిద్దామని వామపక్ష ముస్లిం, మైనార్టీ, క్రిస్టియన్, బిసి, దళిత, గిరిజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్‌లో భారత ప్రభుత్వ ఎన్నికల ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని తదితర డిమాండ్లతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర మాజీ నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, బిసి హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడు అనపురం వెంకన్న, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోతు బాలునాయక్, బిఎస్‌పి మండల అధ్యక్షులు ఈదురు ప్రసాద్, క్రిస్టియన్ డివిజన్ అధ్యక్షుడు దేవేందర్‌రాజు, ముస్లిం మండల అధ్యక్షులు అలీం పాల్గొని మాట్లాడుతూ ఎస్ఐఆర్ ఫారం నెంబర్ ఆరు పేరుతో అర్థంలేని ప్రశ్నలు వేస్తూ భారతీయ ప్రజలను గందరగోళానికి గురి చేశారని అన్నారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ ఏజెంట్ మారిన జ్ఞానేశ్వర్ భారత ప్రజాస్వామ్యంను అపహాస్యం చేస్తున్నారని అన్నారు. ప్రపంచ ఉన్మాది హిట్లర్ వారసులుగా నేటి ఆర్ఎస్ఎస్ చర్యలు ఉన్నాయన్నారు. ఇదే అంశంపై గురువారం జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 5న తొర్రూరులో వందలాది మంది ప్రజలతో భారీ నిరసన ఉంటుందని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఓమ బిక్షపతి, గుండాల సోమనర్సయ్య, గణపురం లక్ష్మణ్, ముద్రబోయిన వెంకన్న, పేరబోయిన కిరణ్‌కుమార్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### గూడూరు సర్పంచ్ వాంకుడోత్ కొమ్మాలు నాయక్

**ప్రజాపక్షం/గూడూరు** : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేపడుతున్న పనులను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ కోరారు. స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు గ్రామంలో ప్రస్తుతం మంజూరైన 17 ఉపాధి హామీ పనులు పురోగతి నిధుల వినియోగంపై గ్రామసభలో సమగ్రంగా సమీక్షించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 1365 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 672 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని పుర్కొన్నారు.నిజమైన లబ్ధిదారులు పనికి వెళ్లే ఆసక్తి ఉన్నవారు మాత్రమే జాబ్ కార్డులు పొందాలని కుటుంబానికి ఒకే జాబ్ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి నిర్ణీత గడువులోగా జాబ్ కార్డులు అందేలా పంచాయతీ కార్యాలయంలో పౌరసమాచార బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు.గ్రామ అభివృద్ధి లో భాగంగా నర్సీరీలు ఫామ్ పాండ్ పనులను పారదర్శకంగా చేపట్టాలని మస్టర్ల నమోదు బిల్లుల చెల్లింపులో ఎక్కడా ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనా లోపాలు తలెత్తకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఏవైనా పొరపొట్లు లేదా రికార్డుల వ్యత్యాసలు ఉంటే వెంటనే సరిదిద్దుకుని పనులకు సంబంధించిన ప్రతి పైసా సక్రమంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని సూచించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మిగులు నిధులను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. అర్హులైన కూలీలందరూ ఐక్యంగా ముందుకొచ్చి ప్రభుత్వ నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి పంచాయతీ కార్యదర్శి తిరుమల వార్డు సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్ సంధయ్య గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పిఎం సూర్య ఘర్ పథకంపై విస్తృత అవగాహన కల్పించాలి

### టిజిఎన్పీడిసిఎల్ సిఇ వెంకట రమణ

**ప్రజాపక్షం/హనుమకొండ** : ఇళ్లపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించడంతో పాటు వినియోగదారులు పిఎం సూర్య ఘర్–ముఫ్త్ బిజ్లీ యోజన ప్రయోజనాలను సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించేందుకు టిజిఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో సేవా సేతు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు టిజిఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఐపీసీ, రాక్ కె.వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణపై టిజిఎన్పీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లతో బుధవారం హన్మకొండలోని టిజిఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. అక్టోబర్ 1, 2, 3 తేదీల్లో అన్ని డివిజన్ హెడ్‌క్వార్టర్లలో సేవా సేతు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ఇంటిపై సౌర విద్యుత్.. విద్యుత్ బిల్లులో ఆదా**

పిఎం సూర్య ఘర్–ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా గృహ వినియోగదారులు తమ ఇళ్ల పైకప్పులపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పథకం కింద గృహ వినియోగదారులకు కేంద్ర ఆర్థిక సహాయం అందుతుందని ఇందులో 1 కిలోవాట్‌కు రూ. 30,000, 2 కిలోవాట్లకు రూ.60,000, 3కిలోవాట్లకు గరిష్ఠంగా రూ.78,000 వరకు కేంద్ర సబ్సిడీ లభిస్తుందని వివరించారు.రూఫ్‌టాప్ సోలార్ ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకునే అవకాశం తో పాటు మిగులు విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా 3 కిలోవాట్లకు దాదాపు నెలకు 450 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు.



**ప్రతి ఇంటిపై సౌర విద్యుత్‌కు ప్రోత్సాహం**

పెరుగుతున్న విద్యుత్ అవసరాల నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం, గృహ వినియోగదారులకు విద్యుత్ ఖర్చును తగ్గించుకునే అవకాశం కల్పించడం పిఎం సూర్య ఘర్ పథకం ప్రధాన ఉద్దేశ్యాల్లో ఒకటని సిఈ వివరించారు.అర్హత ఉన్న గృహ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని, పథకం ద్వారా లభించే కేంద్ర సబ్సిడీ, విద్యుత్ బిల్లులో ఆదా వంటి ప్రయోజనాలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి.ఈ లు గౌతమ్ రెడ్డి, నాగప్రసాద్,ఆర్ఈసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. లక్ష్మణాచార్యులు, చీఫ్ మేనేజర్ జ్యోతిప్రియ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎస్. అశోక్, టిజి రెడ్కో జియం ప్రసాద్ , టిజిఎన్పీడిసిఎల్ జియంలు టి .వేణు మాధవ్ , మధుసూదన్ , డి.ఈ మరెడ్డి తదితరులు పాల్గొన్నారు .



## వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్–సిఎస్ఐఆర్-ఐఐసిటి మధ్య అవగాహన ఒప్పందం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్** : విశ్వంభర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వరంగల్‌లోని వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్, హైదరాబాద్‌లోని ప్రముఖ పరిశోధనా సంస్థ సి.ఎస్.ఐ.ఆర్ – ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సిఎస్ఐఆర్ఐఐసిటి) మధ్య 29.09.2026న ప్రతిష్ఠాత్మక అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదిరింది. ఈ అవగాహన ఒప్పంద పత్రాలను సిఎస్ఐఆర్ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. శిరీష పరస్పరం మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐఆర్ఐఐసిటి బిజినెస్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ చీఫ్ సైంటిస్ట్ కెఐఎం డిపార్ట్‌మెంట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. రామ్మోహన్, అలాగే భారత ప్రభుత్వ పేటెంట్, డిజైన్, ట్రేడ్‌మార్క్ సైంటిఫిక్ అడ్వైజర్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసేన్‌జిత్ దాస్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ విశిష్ట కార్యక్రమంలో వాగ్దేవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. స్వప్న రెడ్డి, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆర్అండ్ డీ హెడ్ డాక్టర్ టి. శ్రీకాంత్, అలాగే సిఎస్ఐఆర్ఐఐసిటీలో ప్రాజెక్ట్ అసోసియేట్‌గా పనిచేస్తున్న వాగ్దేవి పూర్వ విద్యార్థి జె.ప్రమోద్ శ్రీనివాస్ పాల్గొన్నారు. వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సిఎస్ఐఆర్ఐఐసిటీ మధ్య ఈ అవగాహన ఒప్పందం కుదరడం పట్ల కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## డిగ్రీ చేతిలో ఉంటే..
## ఓటు హక్కు మన చేతిలోనే!

**ప్రజాపక్షం/నెక్కొండ** : గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలలో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు నమోదు చేసుకునేందుకు అర్హులు. గత ఎంఎల్‌సి ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా తాజా ఓటరు జాబితాలో మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో డిగ్రీ లేదా మార్కుల మెమో, ఓటరు ఐడీ, ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబర్ సమర్పించాలి. ఒరిజినల్ డిగ్రీ పత్రం అందుబాటులో లేకపోతే జిరాక్స్‌పై స్వీయ ధృవీకరణతో పాటు గెజిటెడ్ అధికారి ధృవీకరణ అవసరం. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు చివరి వరకు వేచి ఉండకుండా అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు.

## 2న అండర్ 14 క్రికెట్ జట్ల ఎంపిక

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్** : గ్రామీణ జిల్లాల్లో క్రికెట్ ప్రోత్సహించే క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన క్రీడాకారులకు అక్టోబర్ 2వ తేదీన కరుణాపురంలోని వంగపల్లి డబ్ల్యూడిసిఏ క్రికెట్ క్రీడా మైదానంలో ఉదయం 10గంటలకు సెలక్షన్స్ నిర్వహించనున్నారు. ఎంపికైన క్రీడాకారులకు డబ్ల్యూడిసిఏ అండర్ 14 ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ మ్యాచ్‌లను నిర్వహించబడునని, పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడారులని ఉమ్మడి వరంగల్ అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు 1, సెప్టెంబర్ 2012 నుండి జన్మించిన ఆసక్తి గల క్రీడాకారులు మీ సేవ జారీ చేసిన పుట్టిన రోజు తేదీ, ఆధార్ కార్డు, స్వంత క్రికెట్ కిట్‌తో పాల్గొనవలెనని ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

### ఎంసిపిఐ (యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగలరాగసుధ

**ప్రజాపక్షం/నర్సంపేట** : రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అన్నారు. బుధవారం ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట మండల కార్యాలయంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కర్నె సాంబయ్య, ఉప్పుల పద్మ, గణిపాక బిందు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం / హుస్నాబాద్ :హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు జన్మదిన వేడుకలను హుస్నాబాద్ పట్టణంలో ఆ పార్టీ నాయకులు మల్లెచెట్టు అక్కన్నపేట చౌరస్తాల్లో కేకేలు కొని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ అసుపత్రిలో పేషెంట్లుకు పండ్లు బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పటు అయిన అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గంను వరుసగా రెండు పర్యాయాలు గెలుపొంది నియోజకవర్గం అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి ఊరు ఊరా రోడ్లు, పక్క పంచాయితీ భవనాలను మిషన్‌భగీరథ పథకం ద్వారా ఇంటింటా త్రాగు నీళ్ల ఆందించిన నాయకుడని వారు పేర్కొన్నారు. 2023లో జరిగిన ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ దోపిడిలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## కిషన్ గౌడ్ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

ప్రజాపక్షం/కొడిపల్లి : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కిషన్ గౌడ్ గుండెపోటుతో మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కిషన్ గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, గ్రామానికి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కొడిపల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు రమేష్, మాజీ సర్పంచ్ నరహరి, సర్పంచ్ పరంలాల్, ఉప సర్పంచ్ కొమురయ్య, నాయకులు మాణిక్య రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మాధవ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు నాగరాజ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సహకార సొసైటీలో చోరీ

ప్రజా పక్షం/రేగోడు: సహకార సొసైటీలో చోరీ జరిగింది సొసైటీ డైరెక్టర్ టి లింగంపల్లి శివాజీ రావు ఫిర్యాదుతో చోరీ జరిగిన విషయం వెల్లులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే రేగోడు సహకార సంఘంలో రైతుల కోసం సబ్సిడీపై వచ్చిన జీలక విత్తనాలు పంపిణీ చేయగా మిగిలిన విత్తనాల బస్తాలు సొసైటీ భవనంలో వేసి తాళం వేశారు. తాళం పగలగొట్టి జీలుగా విత్తనాలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. మూడు రోజులవుతున్న విషయం బయటపడకుండా అధికారులు తప్పుదోవ పట్టించాలని అన్నారు ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు

# మెదక్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి చాటాలి



ప్రజాపక్షం / మెదక్ : క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించి మెదక్ ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటాలని ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త గంజి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంజి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు క్రీడలకు దూరం కాకూడదన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు తనవంతుగా ఆర్థిక, ఇతర సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎంతో క్రీడా ప్రతిభ ఉందని, సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరన్నారు. కళాశాల విద్యార్థులు ఐదు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకం సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాల ఇన్‌చార్జి ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విజేతలను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ గౌడ్, గేమ్స్ కమిటీ సభ్యులు డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ సుధారాణి, డాక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం / మెదక్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ, హిందువుల దేవుళ్ళ గురించి మాట్లాడే అధికారం, అర్హత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఆయనకు నచ్చిన దేవుడిని పూజించుకోవచ్చుని, కానీ హిందువులు కొలిచే దేవుళ్లను కించపరిచేలా మాట్లాడటం సరికాదని అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తే రానున్న రోజుల్లో తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశాన్ని నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ అంటూ విభజిస్తూ హిందూ మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని ఆయన అన్నారు. హిందువులంతా సంఘటితమై తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ పబ్బ రాజమణి లక్ష్మణ్, మెదక్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు బజ్జూరి బిక్షపతి, జనరల్ సెక్రటరీ రంజిత్ రెడ్డి, ఏంఎల్‌ఎన్ రెడ్డి,సాయి గౌడ్, సాయి, దీపు, జిల్లా నాయకులు లోకేష్, అల్లం మధు, సన్నీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: బాలింతలు,గర్భవతులు,మహిళలు సంపూర్ణ పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్యం కలిగి ఉంటారని, అంగన్‌వాడీ పిల్లలకు కూడా సంపూర్ణ పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఎసిడిపిఓ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలో బుధవారం అర్బన్ సెక్టార్ పోషణ మాస వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సెక్టార్ పరిధిలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ మాస కార్యక్రమాలను నిర్వహించినట్టు తెలిపారు. సెక్టార్ వైజ్ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులను పిలిపించి మహిళలకు గ్రామస్తులకు చైల్డ్ లేబర్ యాక్ట్. పోషక ఆహారం, చిన్నారుల చదువుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం పిడియాట్రిక్ డాక్టర్ లావణ్య శిశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు సమూహిక శ్రీమంతములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం / మెదక్ : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే చట్టసభల నిర్వహణ, విధివిధానాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 31 పీఎం శ్రీ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులతో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే స్పీకర్, కేంద్ర మంత్రులు, అధికారపక్షం, ప్రతిపక్ష సభ్యులుగా పాత్రలు పోషించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నలు సంధించడం, మంత్రులు సమాధానాలు ఇవ్వడం, కొన్ని అంశాలపై ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాలు అచ్చం పార్లమెంట్‌ను తలపించాయి.మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యం, తార్కిక ఆలోచన, ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందుతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, ఏఎంఓ సుదర్శనమూర్తి, సోషల్ ఫోరం సభ్యులు నర్సింలు, లింగమయ్య, న్యాయ నిర్ణేతలుగా గజిటెడ్ ఎచ్ఎం కరుణాకర్,శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ




ప్రజాపక్షం/కొడిపల్లి : మండలం మహమ్మద్ నగర్ సొసైటీలో బుధవారం సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోవర్ధన్ రెడ్డి 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ వివరాలను వెల్లడించారు. సొసైటీ వార్షిక ఆదాయం రూ.52,97,679గా నమోదైనట్లు తెలిపారు. రబీ సీజన్‌లో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 4,48,872 బస్తాల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. కేంద్రాల ద్వారా వచ్చిన కమిషన్‌తో నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలు చెల్లించిన అనంతరం రూ.1.65 ,05,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు. సొసైటీకి ఇంకా రూ.57,45,561 రావాల్సి ఉందన్నారు. రైతులకు సొసైటీ ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్నామని, బ్యాంకు వద్ద సొసైటీకి ఉన్న అప్పు రూ.8.22,25,188 రూలుగా, రైతులకు ఇచ్చిన రుణాలు సుమారు రూ. 9.75,52,305 ఉన్నాయని తెలిపారు. రైతులకు మరింత అందుబాటులో సేవలు అందించేందుకు సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా డ్రోన్ కొనుగోలు చేయనున్నట్లు సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సొసైటీ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటామని రైతులతో చర్చించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సొసైటీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జి సీఈఓ విష్ణు, మహమ్మద్ నగర్ సర్పంచ్ రవి యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్లు గాదె రాయగిరి, సిహెచ్.పోచయ్య, నర్సింలు, మల్లేశం, రామయ్య, నాయకులు బాన్సువాడ మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## జీపీకి ఎల్ఈడీ లైట్లు అందజేత



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని అల్లీపూర్ గ్రామపంచాయతీకి పిల్లుట్ల గ్రామానికి చెందిన యువ నాయకుడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా రథసారథి బొమ్మిడాల శంకర్ సంకల్పంతో పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ చేతులమీదుగా 25 ఎల్ఈడీ లైట్లు అందజేశారు. ఎల్ఈడీ లైట్లు అందజేసిన బొమ్మిడాల శంకర్‌కు అల్లీపూర్ పంచాయతీ తరుపున సర్పంచ్ చింతకాయల కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ సర్పంచ్ చింతకాయల కుమార్, ఉపసర్పంచ్ చిన్నకృష్ణ, కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, పిల్లి మధు, తలారి హనుమంతు, గుల్లయ్యగారి రవి, బబ్బురి మహేశ్, సంద్ర విష్ణు, మంగళపర్తి మల్లేష్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్లియర్ ఇంజనీరింగ్ ప్రైవేట్ సంస్థ సేవలు భేష్



ప్రజాపక్షం/శివ్వంపేట : క్లియర్ ఇంజనీర్ ప్రయివేట్ సంస్థ సేవలు భేష్ అని సర్పంచ్ నాయిని సమత వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాంబండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం క్లియర్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సాయినాథ్ సహకారంతో హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 1.90 లక్షలతో బుధవారం ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ బుచ్యానాయక్, సర్పంచ్ సమతవేణుగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం 140 మంది విద్యార్థులకు 20వేలు విలువ చేసే స్టీల్ వాటర్‌బాటిళ్లను అందజేశారు. విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు మూడె రవి అభినందించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: అప్పుల బాధతో గత వారం రోజుల క్రితం మృతి చెందిన బాధిత కుటుంబానికి గ్రామ బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. జగదేవ్‌పూర్ మండలం పలుగు గడ్డ గ్రామానికి చెందిన లోకల సాయిరాం గత వారం రోజుల క్రితం అప్పుల బాధతో మృతి చెందిన సంఘటన విధితమే కాగా బుధవారం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు రూ. 5వేలు ఆర్థిక సాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## యువత సమాజ సేవలో ముందుండాలి



ప్రజాపక్షం / మెదక్ : యువత ఐక్యతగా ఉంటూ సమాజ సేవలో ముందుండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. చిన్నశంకరంపేట మండలం ఖాజీపల్లి గ్రామానికి చెందిన హైందవ సేవా సమితి యువకులు 50 మంది శంకరంపేట్ మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ వైస్ఎంపీపీ సత్యనారాయణగౌడ్, మాజీ ఎంపీటీసీ యాదగిరి, యువ నాయకుడు స్వామి ఆధ్వర్యంలో బుధవారం కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ హైందవ సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైందవ సేవా సమితి యువకులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాజిరెడ్డి సేవలు అభినందనీయం



ప్రజాపక్షం/నిజాంపేట్ : ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు తప్పకుండా దక్కుతుందని, ఎంపీడీఓ గా రాజిరెడ్డి చేసిన సేవలు అభినందనీయమని జడ్పీటీసీ ఎల్లయ్య అన్నారు. నిజాంపేట లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి డీపీఓ యాదయ్య, డీఆర్డీఓ శ్రీనివాస్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత వర్షాకాలంలో కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం లోని పెద్ద చెరువు బుంగపడి ప్రమాదాన్ని సంతరించిన సమయంలో ముంపు గ్రామాల ప్రజలకు భరోసా కల్పిస్తూ రాత్రి సమయంలో సైతం గ్రామాల్లో బస చేశారని, గుర్తు చేశారు. ప్రతి ఉద్యోగి నిబద్ధత తో పని చేస్తే గుర్తింపు తప్పకుండా దక్కుతుందన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ రామాయంపేట, ఇంచార్జీ ఎంపీడీఓ, ఎంపీడీఓ షాజీలోద్దీన్, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, అన్ని గ్రామాల కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండలం లోని వంజర సంఘం ఆవరణలో లయన్స్ క్లబ్ రామాయంపేట వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఉచిత వైద్య సేవలను మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రజలు ఉపయోగించుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట అధ్యక్షులు గిరి తిరుపతి గౌడ్ పిలుపునిచ్చారు. ఇందులో సింధూ హాస్పిటల్ హైటెక్ సిటీ వారిచే క్యాన్సర్ స్క్రీనింగ్ గుండె పరీక్షలు, చేయబడుతాయి. ఈ కార్యక్రమానికి నంద్యాల నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు అని లైన్స్ క్లబ్ వారు కోరుతున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## నేడు మండల స్థాయి సమీక్ష సమావేశం

ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగే సమావేశానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరుకానున్నారు. సర్పంచులు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

# పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసింది ఏంటో చెప్పాలి



ప్రజాపక్షం/రామాయంపేట: పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో ఆపార్టీ నాయకులు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాపు యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు బందారి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ వస్తే ప్రజల రాతలు మారుతాయంటే కేవలం కల్వకుంట్ల కుటుంబం రాతలు మారాయన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం దత్తత పేరుతో దగా చేయడం అలవాటు చేసుకున్నాడని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే డివిజన్ ప్రకటన చేశారన్నారు. డిప్యూటి స్పీకర్‌గా, ఎమ్మెల్యేగా ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డి పూర్తి స్థాయి డివిజన్ ఎందుకు తేలేదని ప్రశ్నించారు. రామాయంపేటలో ఏర్పాటు చేస్తానన్న క్రీడా ప్రాంగణం, నవోదయ పాఠశాల, ఎక్స్‌ప్రెస్ బస్టాండ్‌ల సంగతి ఏమైందని ప్రశ్నించారు. మల్లె చెరువును మిని ట్యాంకుబండ్‌గా మారుస్తానన్న హరీష్‌రావు మాటలు ఎటు పోయాయన్నారు. ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకులు డివిజన్ డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకొని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల నేతృత్వంలో మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రామాయంపేట డివిజన్ విషయమై ఎమ్మెల్యే రోహిత్‌రావు ముఖ్యమంత్రితో మాట్లాడారని రాబోయే ఆరు మాసాల్లో డివిజన్ ఏర్పాటు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

# బాధితునికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/రామాయంపేట: ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో గొర్రెలు కోల్పోయిన బాధితుడు కొక్కట్ల రెడ్డయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం సాయంత్రం తొనిగండ్ల గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రెడ్డయ్యకు చెందిన సుమారు 40 గొర్రెలు రైలు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. అనంతరం పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి భరోసా కల్పించారు. ఆమె వెంట సొసైటీ చైర్మెన్ బాది చంద్రం, మండల యువజన అధ్యక్షులు ఉమా మహేశ్వర్, భూలింగం, సిద్ధరాములు, మల్లేశం, శ్రీకాంత్‌సాగర్, శ్రవణ్, శ్రీకాంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# పోషకాహారమే ఆరోగ్యానికి పునాది!



ప్రజాపక్షం/చేర్యాల : చిన్నారులకు బాల్యంలో ఆరోగ్యవంతమైన జీవితం పోషకాహారంతోనే సాధ్యమని, అది ప్రభుత్వం అందించే అంగన్‌వాడి కేంద్రాలలో పుష్కలంగా లభిస్తున్నాయని సిడిపిఓ రమాదేవి అన్నారు. చేర్యాల సెక్టార్ స్థాయి పోషణ మాసం సమావేశం గుర్జకుంట రైతు వేదికలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గుర్జకుంట అంగన్‌వాడి సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోషణ మాసోత్సవాలు ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రమాదేవి మాట్లాడుతూ, "తల్లి పిల్లలకు ఆరోగ్య నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు" అని, ప్రభుత్వాలు అంగన్‌వాడి చిన్నారుల వారి జన్మనిస్తున్న, ఇచ్చిన తల్లుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే బాలికల అభ్యునతికి ఎల్లవేళల కృషిచేయాలని. దేశంలోని పేద కుటుంబాల అమ్మలకు, చినారులకు ఆకలి తీర్చడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసినవే ఈ అంగన్‌వాడీ కేంద్రాలని, చిన్నారులకు 6నేలల వరకు తల్లిపాలు ఆ తరవాత పాలతోపాటుగా, అదనంగా సమతుల్య ఆహారంను అందించాలని అన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావెట్టి పాండు, వార్డు సభ్యులు, సూపర్‌వైజర్ నాగమని, హెల్త్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణిలు, బాలింతలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచారం కేసులో నిందితుడికి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

- 5లక్షల రూపాయల జరిమానా
- తీర్పు వెల్లడించిన సిద్దిపేట జిల్లా కోర్టు న్యాయమూర్తి జయప్రసాద్

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళా అత్యాచారం కేసులో నిందితుడు దండవేని ఇస్తారి (58) కి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు 5,01,000 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి వై. జయప్రసాద్ గారు తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్లితే కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, ఒంటరిగా ఉన్న మహిళపై దండవేని ఇస్తారి (58) అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోహెడ పోలీస్ స్టేషన్‌లో 2019 ఏప్రిల్ 27న కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో దర్యాప్తు అధికారి అప్పటి హుస్నాబాద్ సీఐ ఎ. శ్రీనివాస్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి పటిష్టమైన ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేయడమైనది. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మరాములు గారు వాదనలు వినిపించగా, ప్రస్తుత హుస్నాబాద్ సీఐ కె. శ్రీధర్ , సాక్షాలు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ వాసుదేవ రావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి , సీడీఓ జె. వేణు గోపాల్ , భరోసా ఇన్చార్జ్ అధికారి ఇన్స్పెక్టర్ బి.దుర్గా, భరోసా లీగల్ అధికారి సౌమ్య, భరోసా సిబ్బంది సమన్వయంతో కేసు విచారణలో సహకారం అందించారు. సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించిన గౌరవ సిద్దిపేట జిల్లా న్యాయమూర్తి వై. జయ ప్రసాద్ గారు నిందితుడిని దోషిగా నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5,01,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్, అభినందించారు. సమాజంలో మహిళల భద్రతకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, నేరస్తులకు శిక్ష పడేలా చేయడంలో రాజీ పడబోమని ఈ సందర్భంగా సిపి స్పష్టం చేశారు.

## ఫోక్ సాంగ్ ప్రోమోను ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నర్సాపూర్ : సిరిమువ్వలు యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు నీరుడి శ్రీశైలం రూపొందించిన రాయల్ ఎన్ఫీల్డ్ ఫోక్ సాంగ్ ప్రోమో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్ సమక్షంలో ప్రోమోనో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నర్సాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీశైలం తన స్వాహ శక్తితో సొంతగా పాటలు రూపొందించి ప్రజలను చైతన్యపరచడం ఎంతో సంతోషకరమని ప్రతి ఒక్కరు ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే మరిన్ని సమాజానికి ఉపయోగపడే పాటల రూపొందిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరసమ్మ, రవి, సుధీర్ గౌడ్, నిరంజన్, దాస్, శ్రీకాంత్, సునీత, బాల్రెడ్డి, బుల్లెట్ రాజు, సరిత, ఆంజనేయులు గౌడ్, నాయకులు పంబల్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులుగా మధుకర్ రెడ్డి



ప్రజాపక్షం/నర్సాపూర్ : తెలంగాణ సర్పంచుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులుగా నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్ నగర్ గ్రామ సర్పంచ్ మధుకర్ రెడ్డిని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి బుధవారం హైదరాబాదులోని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సర్పంచుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తనను సర్పంచుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డికి, తన నియమకానికి కృషిచేసిన సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్షులు మధుకర్ రెడ్డి తెలిపారు.

## ఎంపిడిఓ రాజిరెడ్డిని సన్మానించిన జర్నలిస్టులు



ప్రజాపక్షం/నిజాంపేట్ : గత రెండున్నర సంవత్సరాలుగా నిజాంపేట మండలంలో ఉత్తమ సేవలు కనబరిచిన ఎంపీడీఓ రాజిరెడ్డిని నిజాంపేట జర్నలిస్టులు వీడ్కోలు సన్మాన సభలో సన్మానించారు. ఈ సందర్భంగా గత వర్షాకాలం కురిసిన భారీ వర్షాలకు ముంపు గ్రామాల ప్రజలకు భరోసా ఇస్తూ పురావసం కల్పిస్తూ రాత్రి సమయంలో గ్రామంలో బస చేసిన గొప్ప ఉద్యోగి ఎంపిడిఓ రాజిరెడ్డి అని కొనియాడారు.

## ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలి



ప్రజాపక్షం/పాపన్నపేట : రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాలని కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త ఉదయ్‌కుమార్, స్థానిక ఏఈవో శ్రీనివాసరాజు సూచించారు. బుధవారం చికోడ్ గ్రామంలో ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలు, జీవ ఎరువుల వినియోగం, రాబోయే యాసంగిలో సాగు చేయాల్సిన పంటల గురించి రైతులకు వివరించారు. నానో యూరియా, నానో డీఏపీ, ఆర్గానిక్ కార్బన్, సేంద్రియ కర్బనం లభ్యత, వినియోగంపై అవగాహన కల్పించారు. యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఒక ఎకరంలో వరి సాగు చేయడానికి బదులుగా రెండు, మూడు ఎకరాల్లో ఆరుతడి పంటలను సాగు చేసుకోవచ్చని, తద్వారా సాగు విస్తీర్ణంతో పాటు రైతులకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు.

# సిర్గాపూర్ పోలీస్ స్టేషన్, కంగ్టీ సర్కిల్ కార్యాలయాల తనిఖీ

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుదవారం సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కంగ్టీ సర్కిల్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్బంగా సిర్గాపూర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి నారాయణ ఖేడ్ డిఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కను నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత సిబ్బంది కిట్ ఆర్టికల్స్ స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాదీనం చేసుకున్న కేసులకు సంబందించిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబందించిన ఆస్తులను కోర్టులో సమర్పించే వరకు జాగ్రత్తగా భధ్రపరచాలని సూచించారు. స్టేషన్ రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఉంచాలని ,స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదులు ఆన్‌లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో జరిగిన నేరాలను పార్ట్ IIమ్యాప్‌లో గుర్తించాలని ఆస్తి సంబందిత నేరాలు



అధికంగా జరిగే ప్రాంతాలను క్రైమ్ ప్రోన్ ఏరియాలు/ బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు,రాత్రి బీట్ విధుల్లో నిఘాను పెంచాలని సూచించారు. ధర్యప్తులో ఉన్న కేసులను పరిశీలించిన ఎస్పీ ప్రతి కేసులోనాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మిస్సింగ్ కేసులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటిని త్వరతగతిన చేధించాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల నుంచి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఎన్‌హెచ్‌ఓకు సూచించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారులో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా కల్పించాలని సూచించారు. విలేజ్ పోలీస్ అదికారులు తమకు కేటియించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామ పెద్దలు, యువతతో సత్సంబందాలు కలిగి శాంతి భద్రతలకు సంబందించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ,ప్రతి పోలీస్ సిబ్బంది అన్ని రకాల విధులపై అవగాహన కలిగి ఉండాలని తమకు కేటాయించిన బాద్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణో ,వ్యక్తి గతంగా ఎవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపార. వాహనాలు నడిపే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ,సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.

## నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 1వ తేది నుంచి 31 వరకు నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు ,నిరసనలు, ర్యాలీలు పబ్లిక్ మీటింగ్లు సభలు, సమావేశాలు, నిర్వహించ రాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజాదనాన్ని నష్టం కలిగించే ఏలాంటిచట్టవిరుద్ద కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు ప్రజాప్రతినిదులు వివిధసంఘాల నాయకులు పోలీసు వారికి సమకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్యకఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పౌరులకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం / మెదక్ :** పౌరులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో సేవలు అందించడమే సేవోత్తమ్ కార్యక్రమం లక్ష్యం అని జిల్లా అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సేవోత్తమ్ కార్యక్రమాన్ని లో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఉండి సూపరిండెంట్ స్థాయి వరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రజలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సెవోత్తమ్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో, నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా అధికారులు, సిబ్బందిలో సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సెవోత్తమ్ అనేది "సేవలో అత్యుత్తమత" సాధించేందుకు రూపొందించిన కార్యక్రమమని ఈ విధానంలో పౌరుల చార్టర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, సేవల అందించే సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి మూడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.శిక్షణలో భాగంగా ప్రజలకు అందించే ప్రతి ప్రభుత్వ సేవకు సంబంధించి సేవా ప్రమాణాలను నిర్ధారించడం, నిర్ణీత కాలవ్యవధిలో సేవలను అందించడం, సేవల నాణ్యతను పర్యవేక్షించడం,

ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం, ఫిర్యాదులను సమయానుకూలంగా పరిష్కరించడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో యూనస్, రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ శంకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణంలో నిర్మల జగ్గారెడ్డి పర్యటన

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** మాజీ డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన నేషనల్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. జాతీయ స్థాయి ఇంటర్ డిస్ట్రిక అథ్లెటిక్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను ఆమె పరిశీలించారు. నవంబర్ 14,16 తేదిల్లో జిల్లాలలోని వోక్సెన్‌లో జరగనున్న పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజేతలకు గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ పతకాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోహెల్ అలీ కార్యదర్శి జావిద్ అలీ పీఈటీలు పిడిలు తదితరులు పాల్గొన్నారు. ఫైడ్ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరికరాల ప్రారంభం అనంతరం



సంగారెడ్డి పట్టణంలోని ప్రైడ్‌హాస్పటల్‌లో నూతన వైద్య పరికరాలను నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఉపయోగపడే మెకానికల్ సీపిఆర్ పరికరాన్ని ఆమె ప్రారంభించారు. అలాగే గుండెల్లోని రక్తనాళాల్లో వాల్వ్ బ్లాక్ పరిమాణాన్ని గుర్తించేందుకు ఉపయోగపడే ఆధునిక వైద్య పరికరాన్ని కూడా ఆమె ప్రారంభిచారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆధునిక వైద్యసాకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేగంగా మెరుగైన వైద్యం అందించే అకకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## సూక్ష్మ నీటి సేద్యంతో పంట దిగుబడి, రైతుల ఆదాయం పెంపు

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** సూక్ష్మ నీటి సేద్యం ద్వార నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల దిగుబడిని పెంచుకోవచ్చని నాబార్డ్ జిల్లా అధికారి కృష్ణ తేజ పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్ విదానాన్ని రైతులు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. బుదవారం నాబార్డ్ జిల్లా అధికారి క్రిష్ణ తేజ జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావుతో కలిసి సంగారెడ్డి జిల్లాలోని చౌటకూరు కంది,సంగారెడ్డి, సదాశివపేట, తదితర మండాలాల్లో పర్యటించారు. ఉద్యాన శాఖ నాబార్డ్ సహకారంతో అమలు చేస్తున్న తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద లబ్ది పొందిన రైతుల ఆయిల్‌ఫామ్, చెరుకు తదితర పంట తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా తోటల్లో ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. డ్రిప్ ఇరిగేషన్ వినియోగం ద్వారా పంటలకు



అందుతున్న ప్రయోజనాలు నీటి వినియోగం ,దిగుబడి సాగు, ఖర్చులతో వస్తున్న మార్పుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలకు అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించడం వల్ల 20 నుంచి 30 శాతం వరకు అదనపు దిగుబడి పొందుతున్నామని రైతులు తెలిపారు. అంతేకాకుండా కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంట సాగు వ్యయం తగ్గి నికర ఆదాయం పెరుగుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు మాట్లాడుతూ తక్కువ నీటితో పంటలకు అవసరమైన తేమను సమర్థవంతంగా అందించేందుకు సూక్ష్మ నీటి సేద్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ ,చెరుకు వంటి పంటల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి పొదుపుతోపాటు పంటల ఉత్పాదకతరైతుల ఆదాయం పెంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ నీటి సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు సుమత, అనూష రెడ్డి, సునీత, డ్రిప్ ఇంజనీర్, ఉమ ఫినోలెక్స్ ,కుమార్ డ్రిప్, కంపెనీల ప్రతినిధులు మహేష్, రాహుల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి పక్కన తుప్పు పట్టి, శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. స్తంభం అడుగు భాగం పూర్తిగా తుప్పు పట్టి రంధ్రం పట్టడంతో ఎప్పుడు కూలిపోతుందోనని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ స్తంభం ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ సంబంధిత విద్యుత్ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్తంభం కూలితే విద్యుత్ తీగలు తెగిపడి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు, బలమైన గాలులు వీచే సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి తుప్పు పట్టిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.లేనిపక్షంలో విద్యుత్ సబ్స్టేషన్ ముట్టడిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు

## తెగుళ్ల నివారణకు శాస్త్రీయ సూచనలు



**ప్రజాపక్షం/హత్నూర :** హత్నూర మండలంలోని రెడ్డి ఖానాపూర్ బోర్పట్ల తదితర గ్రామాలలో బుదవారం వివిధ రకాల పంటలను శాస్త్రవేత్తలు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగారెడ్డి వారి ఆద్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలించారు. ఈ సందర్బంగా వారు పంటల్లో పురుగులు, తెగుళ్లు పోషక లోపాలు, ఇతర సమస్యలను గుర్తించి రైతులతోమాట్లాడి సమసయను ప్రారంభదశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వాటి నిర్మూలనకు వాడాల్సిన మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కో ఆర్గినేటర్ అరుణ, వ్యవసాయ పరిశోధన స్థానం బసంత్ పూర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి, మండల వ్యవసాయ అదికారి శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్‌లో కండరాల క్షీణత అవగాహన మాసోత్సవం



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ఇస్నాపూర్ జెన్యూ లోపంతో ఏ ఒక్క చిన్నారి పుట్టదు. మాలాంటి దుర్బర జీవితాలు ఎవరికి రావద్దు, కండర క్షీణతకు కారణమయ్యే జన్యు లోపాలను ముందుగానే గుర్తించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి మనం అందరం తోడ్పుడుదాం. పటాన్‌చెరు మండల ఇస్నాపూర్ మండల ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామాలయం ఆవరణలో కండర క్షిణత వ్యాది బాదితులకు సంఘం ఆద్వర్యంలో సహారా ఇన్ క్లూజిబ్‌హాస్పటల్ సంగారెడ్డి వారి సహకారంతో బుదవారం నాడు కండరాల క్షిణత వ్యాది లక్షణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ మోటే సుమలత శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ ఎవరు కూడా వ్యాది బారిన పడకుండా ఉండాలని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా మంచి ఆలోచన అన్నారు. ఈసందర్బంగా తెలంగాణ రాష్ట్ర మస్కులర్ డిస్ట్రోప్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ మాట్లాడుతూ మాలాంటి జీవితం ఏ ఒక్కరికి రావద్దని అన్నారు. ఈ వ్యాధి లక్షణాలు మూడు నెలల గర్బధారణ సమయంలో జెనెటిక్ డిసార్డర్ అనేపరిక్ష చేయించుకువాలన్నారు. వ్యాధి లక్షణాలు పరిక్షల ద్వారా తెలుసుకొంటే గర్బ విచిన్నం చేసి పుట్టబోయే బిడ్డకు వారిని కన్న వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ వ్యాది లక్షణాలు వధూవరుల వంశంలోఎవరికి లేకున్నా ఈ మద్య చాల మందిలో కండరాల క్షీణత వ్యాదిలో పిల్లలు పుడుతున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా ఈజెనెటిక్ డిసార్టర్ టెస్ట్ తప్పకుండా చేసుకొని ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బూరి గారి నరేందర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్, బండ రాజు యువచైతన్య, దివ్యాంగ్రి సంఘం అధ్యక్షుడు కంటి గారి మహేష్, తదితరులుపాల్గొన్నారు.